క్లుప్తంగా

విద్యార్థికి కలెక్టర్ ప్రశంస


ప్రశంసాపత్రం అందుకుంటున్న నితిన్

కారేపల్లి: మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థి కల్తి నితిన్ ఇంజనీరింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించడంపై కలెక్టర్ ప్రశంసించారు. ఎస్‌బీఐటీ కళాశాలలో మెకానికల్ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన నితిన్ ఇటీవల గ్రాడ్యువేషన్ డేలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.

నోట్ పుస్తకాల పంపిణీ


నోట్ పుస్తకాలతో విద్యార్థులు

వైరారూరల్: మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో గల నిరుపేద విద్యార్థులకు శనివారం ఖమ్మం సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ విధులు చిలక రవికుమార్, ఆయన కుటుంబ సభ్యులు నోట్‌పుస్తకాలు, ప్యాడులు, పెన్నులు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గరికపాడు సొసైటీ సీఈఓ అక్కిశెట్టి రామకృష్ణ, కె.సందీప్‌కుమార్, బాణాల నరసింహాచారీ, ఉగ్గం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఇన్వర్టర్..


ఇన్వర్టర్ అందజేస్తున్న ఉమామహేశ్వరరావు

సత్తుపల్లి: సత్తుపల్లి శివారులోని రాజీవ్‌నగర్ శ్రీ విజయసాయి మందిరానికి సత్తుపల్లి శ్రీహనుమాన్ దత్తసాయి ఇండియాన్ గ్యాస్, శ్రీ ఉమా శివసాయి చిట్‌ఫండ్స్ నిర్వాహకులు గుండు ఉమామహేశ్వరరావు రూ.20వేల విలువైన ఇన్వర్టర్‌ను శనివారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో గుండు శశాంక్, బాలకృష్ణ, కెపి చారి పాల్గొన్నారు.

అన్నదానం


భోజనం వడ్డిస్తున్న శ్రీధర్, వరప్రసాద్

మధిర: పట్టణంలోని వర్తకసంఘం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కుడుముల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జేఏసీ పట్టణ కన్వీనర్ చెరుకుపల్లి శ్రీధర్, ఆరోగ్య వరప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వైద్య శిబిరం

బోనకల్: మండలంలోని తూటికుంట్ల పంచాయతీ కార్యాలయంలో శనివారం సీఎస్‌సీ ఆధ్వర్యంలో హెల్త్‌కేర్ క్యాంపుని నిర్వహించగా శిబిరాన్ని ఎంపీపీ సాభాగ్యమ్మ, సర్పంచ్ నోముల వెంకటనర్సమ్మ ప్రారంభించారు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో గోపాలరావుకు లబ్ధిదారుడికి మంజూరైన రూ.15 వేల సీఎం సహాయ నిధి చెక్కును శనివారం ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా రవి, పెరిక ప్రభాకర్, పులిపాటి వెంకన్న, మట్టా నర్సింహారావు, అన్నపురెడ్డి లక్ష్మయ్య, పులిపాటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సరుకుల వితరణ


సరుకులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

పెనుబల్లి : స్థానిక బీసీ కాలనీకి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు పోట్రు వెంకటేశ్వరరావు నిత్యవసర సరుకులు అందజేశారు. క్లబ్ బాధ్యులు కె. అబ్దుల్ సలాం, మిట్టపల్లి జనార్ధన్, సుంకర సత్యనారాయణ, పొన్నగంటి వినాయక ప్రసాద్, నాళ్ళ జయరాం, చవ్వా బాబురావు , బోడా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల కాలం.. జాగ్రత్త

- పల్లెల్లో విజృంభిస్తున్న దోమలు
- పెరుగుతున్న జ్వరపీడితులు
- పారిశుద్ధ్యంపై లోపించిన అవగాహన
- వైఫల్యం చెందుతున్న అధికారులు


గన్నవరంలో నిండిన డ్రెయినేజీ


అస్తవ్యస్తంగా ఉన్న మురుగు

వైరారూరల్: వర్షాకాలం అంటేనే వ్యాధుల కాలం. వాతావరణంలో మార్పులు స్తంభిస్తాయి. పాత, కొత్త నీరు కలయిక, దోమల వృద్ధి అధికమవ్వడం వంటివి ఆనవాయితీ. కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన వాతావరణం కారణంగా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు సోకే ప్రమాదం అధికంగా ఉంది. ప్రజలు వీటిపై నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంటి ఆవరణ, చుట్టుపక్కల పరిసరాలన్నీ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

దోమలతో సమస్యలు..

పల్లెలతో పాటుగా పట్టణంలోనూ దోమల తీవ్రత క్రమేనా పెరుగుతుంది. దోమలతోనే డెంగీ, మలేరియా, విషజ్వరాల ప్రభావం అధికంగా ఉంటుంది. లార్వా దశలోనే దోమల ఉత్పత్తి నియంత్రించాల్సిన అవసరం ఉంది. దోమల నివారణ సంబంధిత శాఖ అధికారులకు పెను సవాలే. వైరా మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా మరో మూడు శివారు గ్రామాలు ఉన్నాయి. ఆయా పంచాయతీల లోని పలు కాలనీలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఖాళీ స్థలాలు, డ్రెయినేజీలు, రహదారుల వెంబడి మురుగు నీరు చేరి దోమలకు ప్రవాస కేంద్రాలుగా మారాయి. దీంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా దోమ కాటులతో ప్రజలు హడలెత్తుతున్నారు.

కలుషిత నీటితో జాగ్రత్త..

వర్షాకాలంలో కలుషిత నీరు తాగడంతో అధికంగా రోగాలు వ్యాపించే అవకాశాలు ఉన్నాయి. ఇటువంటి కలుషిత నీటితో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే పైప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైరా రిజర్వాయర్‌లోకి వరద నీరు భారీగా చేరింది. ఈ రిజర్వాయర్ నుంచి ఒక వైరా మండలమే కాకుండా సుమారు 12 గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. రిజర్వాయర్‌లో కొత్తనీరు కలయిక వలన నీటిని శుద్ధి చేయడం కొంత మేర అసాధ్యంగా మారనుంది. సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తాగు నీటిని ఫిల్టర్ చేయడమే కాకుండా పైపు లైను పగిలిన చోట తక్షణమే మరమ్మతులు చేయకపోతే పల్లె వాసులకు కలుషిత నీరు సరఫరా అయ్యి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

సమన్వయంతో పని చేస్తేనే..

మండలంలో సుమారు 10 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండగా ఇటీవల ఆయా కేంద్రాల్లో తాత్కాలిక వైద్యులను నియమించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధులపై పల్లె ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఐసీడీఎస్ సిబ్బందితో కలసి జ్వరపీడితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించాలి. దీంతో వ్యాధులను అరికట్టే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికీ తిరిగి కరోనా, సీజనల్ వ్యాధులపై పల్లె ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- వ్యాధులు ప్రబలకుండా ఇళ్లలోని నీళ్ల ట్యాంకులపై మూతలు పెట్టుకోవాలి.
- పాత టైర్లు, కొబ్బరి బోండాలు పరిసరాల్లో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- రిఫ్రిజిరేటర్లు, కూలర్లలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి.
- వర్షాకాలంలో ప్రజలు చికెన్‌గున్యా, టైఫాయిడ్ జ్వరం, డయేరియా, మెదడువాపు వ్యాపులు వ్యాపిస్తాయి.
- కలుషిత నీరు తాగడం వలన, బహిరంగ మల, మూత్ర విసర్జన, తదితర కారణాలతో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది.

అవగాహన కల్పించాలి..



సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యా ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించాలి. ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించాలి. అంతేకాకుండా ఇంటి పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించి, నీటి నిల్వ ఉంచకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి చర్యలు తీసుకోవాలి. ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.

– కారుమంచి అశోక్, గన్నవరం

అప్రమత్తంగా ఉండాలి



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. వేడి చేసిన నీటిని తాగాలి. అదే విధంగా ఆహారం కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. జ్వరపీడితులు అలసత్వం చేయకుండా తక్షణమే వైద్యులు ఆశ్రయించి మెరుగైన వైద్యం చేయించుకుంటే సమస్యలు కూడా తలెత్తకుండా ఉంటాయి.

– తమ్మిశెట్టి ఉమామహేశ్వరరావు, వైద్యుడు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం


అభివృద్ధి పథకాల పుస్తకం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లి: బీజేపీ ఆధ్వర్యాన 'సంపర్క్ సే సమర్థన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని వైద్యులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, వ్యాపారులను పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు పాల్గొని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలతో కూడిన పుస్తకాలు అందించారు. పట్టణఅధ్యక్షుడు ఆచంట నాగస్వామితో పాటు భాస్కర్ని వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, పాలకొల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాసిరకంగా 'డబుల్' ఇళ్ల నిర్మాణం

వైరారూరల్: ఏళ్ల కిందట డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేసి తూతూమంత్రంగా నిర్మాణాలు చేపట్టి సగంలోనే ఇళ్లను వదిలేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని నాయకురాలు విజయాబాయి అన్నారు. మండలంలోని గరికపాడు గ్రామంలో శనివారం పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రేమల్లె గాంధీ, తెళ్లూరి విజయరావు, తేళ్లూరి చిన్నయ్య, బండి హనుమంతరావు, తేళ్లపుట్ట కృష్ణ, గోసు శ్రీనివాస్, కొండ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


కమిషనర్ సుజాతను సన్మానిస్తున్న చైర్మన్ మహేష్, ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె.సుజాతను శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభినందించారు. అదే విధంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఉద్యోగులు కలిసి సుజాతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేష్, మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది బాబురావు, నరేష్, రవి, శ్రీను, శివకృష్ణ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సీఐకు..

సత్తుపల్లిరూరల్: బదిలీపై వెళ్తున్న సీఐ కరుణాకర్‌ను సత్తుపల్లి ఏఐటీయూసీ, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షుడు దండు ఆదినారాయణ, సంఘం అధ్యక్షుడు ఖమ్మంపాడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అక్కిరాజు శివ, సహాయ కార్యదర్శి ఐనంపూడి ప్రభాకర్, కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు, హోంగార్డు వీరస్వామి, కృష్ణ, నాయకులు పెదపాడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భట్టిని కలిసిన నాయకులు

తల్లాడ: భద్రాచలం గోదావరి వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క శనివారం స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో ఆగగా మండల నాయకులు కలుసుకుని ముచ్చటించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, ముువ్వా రోశయ్య, కటికి కిరణ్, కృష్ణయ్యలతో భట్టి మాట్లాడారు.

కార్మిక గర్జనను జయప్రదం చేయండి

సత్తుపల్లిటౌన్: కార్మిక సమస్యల పరిష్కారానికి ఆగస్టు 4న హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మికగర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎ.శరత్ పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో శనివారం కార్మిక గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ప్రశాంత్, కుమారి, రవి, వెంకటమ్మ, కృష్ణవేణి, లక్ష్మి, పద్మ, యశోద, ఖాసీంబీ పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

తల్లాడ: పాస్‌బుక్ ఉన్న రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతుబంధు మండలాధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కోసం గత జూన్ 18 వరకు పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అప్లికేషన్ ఫారంతో పాటు ఆధార్‌కార్డ్, పట్టాదారు పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత పర్చి సంబంధిత ఏఈఓలకు, లేదా ఏఓ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు

జీవన్‌లాల్ జన్మదిన వేడుకలు


వైరా: తల్వార్‌తో కేక్ కట్ చేస్తున్న జీవన్‌లాల్

వైరా: ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్, వైరా ఎమ్మెల్యే రాములునాయక్ కుమారుడు వన్‌లాల్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీవన్‌లాల్ కేక్ కట్ చేశారు. పసుపులేటి మోహనరావు, బాణాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలం బస్వాపురంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు కేక్ కట్ చేశారు.

ఏన్కూరు: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సురేష్‌నాయక్, చీరాల నర్సింహారావు, బాలాజీ, సీతారాములు, సైదులు, మైసారావు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు దేశానికే ఆదర్శం

- జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్


మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

బోనకల్: దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం మండలంలోని జానకీపురం తేజ ఫంక్షన్ హాల్‌లో జిల్లా దళిత నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంగల కనకయ్య అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ చైర్మన్ బంధ శ్రీనివాసరావు, మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చేబ్రోలు మల్లిఖార్జున్, మోదుగ నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, గద్దల వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులున్నారు.

ఉచిత విద్యుత్ ఘనత వైఎస్సార్‌దే..


మాట్లాడుతున్న మట్టా దయానంద్

సత్తుపల్లిటౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైల్ పైనే పెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వకుండా రైతులను మోసగిస్తుందని విమర్శించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జరిగే కిసాన్‌కాంగ్రెస్ రాష్ట్ర సదస్సుకు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కాల సురేష్‌రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల పుల్లారావు, మానుకోట ప్రసాద్, నరుకుళ్ల సత్యం, మట్టా చెన్నారావు, ఖలీల్, యూనిస్, ఎండి.కమల్‌పాషా, సందీప్‌గౌడ్, సురేష్, అజయ్, గణేష్, మలూలు దిలీప్, ఫకృద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

గాదెపాడు రోడ్డుకు గండి


నిర్మాణంలో ఉన్న బీటీ రోడ్డుకు పడిన గండి

కారేపల్లి: మడలంలోని గాంధీనగర్ స్టేజీ నుంచి భూపతిరాయిని చెరువు కట్ట మీదుగా గాదెపాడు గ్రామపంచాయతీ వరకు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ రూ.2 కోట్లు కేటాయించింది. అయితే, కాంట్రాక్టర్ పనులు చేపట్టగా, తాజాగా కురిసిన భారీ వర్షాలకు చెరువు అలుగు సమీపాన రోడ్డుకు రెండు చోట్ల పెద్ద గండి పడింది. అలుగు వైపు రోడ్డుకు రాయితో రివిట్‌మెంట్ చేయకపోవడంతో ఇలా జరిగిందని సమచారం. ఈ మేరకు నాసిరకం పనులు జరుగుతున్నాయని గవర్నర్ తమిళికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు గాదెపాడుకు చెందిన వేముల రామ్మూర్తి వెల్లడించారు.

రేపు జహీరాబాద్‌లో కిసాన్ కాంగ్రెస్ సదస్సు

కల్లూరు: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో సోమవారం జరిగే రాష్ట్ర స్థాయి రైతు సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కల్లూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలాల వారీగా రైతన్నలు కిసాన్ సెల్ సదస్సుకు తరలి వచ్చేలా అవగాహన కల్పిస్తున్నారమన్నారు. కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, ప్రధాన కార్యదర్శి వనుకూరి నరసింహారెడ్డి, గోసు వెంకటకృష్ణ, అబ్బూరి మార్కండేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టైం స్కేల్ అమలు చేయాలి

వైరా: కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే మినిమం టైమ్ స్కేలు అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం సంఘం నాయకులు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వీరాస్వామి, వీరయ్య, సైదమ్మ, నరసింహారావు, సత్యనారాయణ, గోవర్ధనరెడ్డి రవి, నాగేశ్వరరావు, నాగరాజు, పవన్, రమేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

శాంతియుత ర్యాలీని విజయవంతం చేయాలి


సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు

మధిర: మండల పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో హల్లెలూయ ప్రార్థన మందిరంలో పాస్టర్ జోసెప్ జయకుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించనున్న శాంతియుత ర్యాలీని జయప్రదం చేయాలని పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దయాకర్, ఏసురత్నం, జాన్‌వెస్లీలు కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని చర్చిలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాస్టర్లు ఆనందరావు, సత్యానందం, జాన్‌పీటర్, డేవిడ్, ఎస్కేల్, రవికుమార్, ఆదామ్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

మొహర్రం వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మేళతాళాలతో పీరీల ఊరేగింపు నిర్వహించారు. సావిడి వద్ద గుండం చుట్టూ హసేన్, హెస్సేన్‌లను స్మరించుకుంటూ తిరిగారు. ముస్లింలతో పాటు హిందువులూ హాజరై మత సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


తల్లాడ: పీరీల సావిడి వద్ద నిర్వహించిన ప్రార్థనలో ఎమ్మెల్యే సండ్ర, నాయకులు


ఎర్రుపాలెం: పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు


ముదిగొండ: వనంవారి కిష్టాపురంలో పీరీల ఊరేగింపు


చింతకాని: బస్వాపురం గ్రామంలో..


కొణిజర్ల: అమ్మపాలెంలో పీరీల సావిడి వద్ద హిందూ, ముస్లింల ప్రార్థనలు


బోనకల్: రావినూతలలో..


కల్లూరులో..


కారేపల్లి: పేరుపల్లిలో..


వైరారూరల్: సిరిపురంలో..